# సఖీ ! శకుంతలా !

మన తెనుగు భాష తీరు తీయదనాన్ని తీరుతెన్నుల్ని ప్రపంచస్థాయికి తెచ్చినవి మను చరిత్ర, వసు చరిత్ర, ఆముక్తమాల్యద, పాండురంగ మాహాత్మ్యము, శృంగార నైషధం, మహానుభావులైన అల్లసాని పెద్దనామాత్యుడు రామరాజ భూషణుడు అనబడే భట్టు మూర్తి, తెనుగు రాయుడైన శ్రీకృష్ణదేవ రాయలు, తెనాలి రామలింగడిగా ప్రసిద్ధికెక్కిన రామకృష్ణకవి, శ్రీనాధకవి సార్వభౌముడు ఈ మహా కావ్యాల్ని మనకు ప్రసాదించిన మహానుభావులు, వీటినన్నిటిని కలిపి తెలుగు పంచ కావ్యాలు అంటారు.

సంస్కృతంలో అయిదు ప్రసిద్ధ కావ్యాలున్నాయి. ఆ సంప్రదాయాన్ని అనుసరించే తెలుగులోనూ ఈ పంచకావ్యాలు ఎన్నిక చేశారు. సంస్కృతం లోని ఆ కావ్యాలు కాళిదాస మహాకవి రాసినమేఘ సందేశం, కుమార సంభవం. రఘు వంశం, భారవి కిరాతార్జునీయం మాఘుడి శిశుపాల వధ. అయిదు కావ్యాల్లో మూడు కావ్యాలు రాసిన మహాకవి కాళిదాసు నాటకాలూ రాశాడు. అవి మూడు జగత్ప్రసిద్ధి కెక్కిన అభిజ్ఞాన శాకుంతలం, విక్రమోర్వశీయం, మాళవి కాగ్ని మిత్రం.

కావ్యాల్లో మేఘ సందేశానికి ఎంత పేరు ప్రతిష్ఠలు వచ్చాయో నాటకల్లో అభిజ్ఞాన శాకుంతలానికి అంత ప్రఖ్యాతి ప్రశంసలు వచ్చాయి. ఇతరులు ఎవ్వరూ సృష్టించలేని అపూర్వ శోభతో "శకుంతల" ను తీర్చిదిద్దాడు. ప్రపంచ ప్రఖ్యాతి పొందింది శాకుంతలం ఎన్నో భాషల్లోకి అనువాదం పొందింది. కావ్యేషు నాటకం రమ్యం, నాటకేషు శకుంతలా అని సర్వే సర్వత్రా శిఖర స్థాయి చేరుకుంది. ఆ నాటకం.

ఏమిటి శాకుంతలం గొప్పదనం?

ఏమిటి కాళిదాసు గొప్ప ?

ప్రపంచ సాహిత్యంలోనే గొప్పదని గెటె (GATHE) (జర్మన్) ఎగిరి గంతేసి చెప్పేంత గొప్పదనం ఎక్కడున్నుంచి వచ్చింది ?

పురా కవీనం గణనా ప్రసంగే
కనిష్ఠి కాధిష్ఠిత కాళిదాసా
అద్యాఽప్యపి తత్తుకవే రభావా
దనామికా సార్ధవతీ బభూవ—

పూర్వ కవులను లెక్కిస్తూ ఒకటి "కాళిదాసు అనిచిటికెనవేలు ముడిచారట. తర్వాత అంటూ రెండోపేరు చెప్పి రెండో వేలు ముడవడానికి మరో కవి పేరే. ఆస్థాయిలో— ఆరీతిలో ఆఔన్నత్యంలో సమానమైన కవి లభించలేదట. దాంతో అనామిక అనేపేరు ఆవేలికి సార్ధక మైందట! ఓహో కాళిదాసుకు ఎంత గొప్ప ప్రశంస.

మరో రసజ్ఞుడు నీకేంకావాలయ్యా బాబూ అని అడిగితే— తడుముకోకుండా

కాళిదాస కవితా నవం వయః
మాహిషం దధి సశర్కర పయః
యేణమాంస మబలా చకోమలా
సంభ వంతు మమ జన్మ జన్మని

ఎప్పుడూ నిత్యయవ్వనం వుండాలి— దున్నపోతు నీనిన గేదె పెరుగే కావాలి చక్కెర కలిపిన చిక్కని పాలేదొరకాలి. జింక మాంసమే తినాలి ఆలి అబలంగా కోమలంగా రావాలి. అంతేనా కా దాసు కవిత వినాలి .... జన్మ జన్మకూ ఇవే - ఇవే - కోరాలి— అన్నాడట, కాళిదాస కవిత అంటే అదీ!

కథ కొత్తది కాదు. సుప్రసిద్ధం అందరికీ తెలిసిందే. మరి ఎక్కడుంది కాళిదాసు ప్రత్యేకత.

తొలిసారి శాకుంతలను చూశాడు ముని వాటికలో నివసించే బ్రాహ్మణ కన్నెపై తనమనసు పోయిందే అనివగిచాడు. అంతలోనే ఊహా నామనస్సు ఈమె మీద లగ్నమైందంటే ఈ బాలిక తప్పకుండా క్షత్రియ కన్యే కావాలి. నామనస్సు తప్పుదారితొక్కదు అనుకుంటాడు దుష్యంతుడు అదీ కాళిదాసు ప్రత్యేకత.

సతాంహి సందేహ పదేషు వస్తుషు
ప్రమాణ మంతః కరణ ప్రవృత్తయః

ఆనడంలోని గొప్పదనమంతా "సజ్జనులకు" అనడంలో ఉంది. ఆమెను చూసి వలచి సొక్కి సోలిన రాజుమళ్ళి ఓసారి అనుకుంటాడు. అనాఘ్రాతం పుష్పం, కిసలయమ నూనం కరరుహై రనా విద్ధం రత్న....

ఇలాంటి చక్కటి ఉపమానాలతోనే "ఉపమా కాళిదాసస్య" అనే "రూఢీ" ఏర్పడి ఉంటుంది.

తర్వాత రాజు శకుంతలను గాంధర్వ వివాహం చేసుకుంటాడు. వేలికి ఉంగరం తొడుగుతాడు. రాజ్యానికి వెళ్ళి సగౌరవంగా మహారాజ్ఞిలా పిలిపించు కుంటానని వెళతాడు తర్వాత దుర్వాస శాపం. శకుంతల గర్భవతి కావడం కణ్వుడు కూతుర్ని అత్తారింటికి పంపుతాడు, అప్పుడే పెంచిన ప్రేమే ఇంత బాధ కలిగిస్తోందే కన్నవాళ్ళు కూతుళ్ళను అత్తారింటికి పంపుతూ ఎంత వేదన చెందుతారో అనుకుంటాడు.

(యా స్యత్యద్య శకుస్త లేతి....
పద్యంతే గృహిణిః కదంను తనయా విశ్లేష దుఃఖైర్నవైః)

'నాట కేషు శకుంతలా' అన్న తర్వాత "తత్రాపి చతుర్థాంకః" "తత్రశ్లోక చతుష్టయం" అని ప్రసిద్ధి కెక్కిన శ్లోకాలలో ఒకటి ఇది కావడం. వకటవదే ఇది.

హృదయాన్ని స్పృశించేలా "పాత్రల" తో మాటాడించడం లోకరీతి ధ్వనించడం కాళిదాసుకే చెల్లు. ప్రతి మాటా పది పుటల వ్యాఖ్యానాన్ని కోరే

అర్థ గంభీర రచన కాళిదాసు సొత్తు. నిజంగా ఆయన "నవరత్నాల్లో" ఒక మేలి రత్నం. విక్రమార్కుడి ఆస్థానంలో నవరత్నా లుండేవాళ్ళట - వారు.

ధన్వంతరి క్షపణ కామర సింహశంకు
భేతాళభట్టు ఘటకర్పర కాళిదాసాః
ఖ్యాతో వరహ మిహిరో నృపతేః
సభాయాం రత్నానివై వర రుచి ర్నవ విక్రమస్య

అందుకే ఎవరో మహాను భావుడన్నారు.

జయంతితే సుకృతినో రస సిద్ధాః కవీశ్వరః
నాస్తి తేషాం యశః కాయే జరామరణజం భయం

---o---